సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,20 మార్చి 2025


# దేవరపల్లి మండలం కుకునూరు గ్రామంలో
## పునర్ రీ సర్వే పనులు

**-సిసిఎల్‌ఏ ఆదేశాలతో రీసర్వే నిర్వహిస్తున్నాం - ఆర్డీవో రాణి సుస్మిత**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గోపాలపురం నియోజక వర్గం దేవరపల్లి మండలం కుకునూరు గ్రామంలో చేపట్టిన భూముల రీసర్వేపై అభ్యంతరాలు నేపథ్యంలో సిసిఎల్‌ఏ కమీషనర్ ఆదేశాలను అనుసరించి క్షేత్ర స్థాయిలో రీసర్వే నిర్వహిస్తున్నట్లు కొవ్వూరు రెవిన్యూ డివిజన్ అధికారి రాణి సుస్మిత తెలిపారు.బుధవారం కుకునూరు గ్రామంలో రీసర్వే నిమిత్తం ఆర్డీవో అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది.భూ యజమానులు, రైతులు వ్యక్తం చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి

- తరువాయి 2లో..


సామర్లకోట వేసవి జలాశయం

# ఎండుతున్న జలాశయం

- సామర్లకోట వేసవి జలాశయంలో అడుగంటిన నీటి నిల్వలు
- కాకినాడ నగర శివారు వాసులకు ఇప్పటికే తాగునీటి కష్టాలు !
- భానుడి భగభగలతో అడుగంటుతున్న భూగర్భ జలాలు
- గోదావరి కాల్వకు తగ్గిన నీటి విడుదల
- కాకినాడ ప్రజలకు మంచినీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం
- కాకినాడ ఇంజనీరింగ్ ఎస్.ఈ నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు
- కలెక్టర్ షాన్మోహన్ చొరవ చూపాలని వేడుకుంటున్న ప్రజలు

## కాకినాడ ప్రజల దాహార్తి కేకలు

కాకినాడ స్మార్ట్ సిటీ నగర శివారు వాసులకు తాగునీటి కష్టాలు మార్చిలోనే మొదలయ్యాయి.భానుడి భగభగలతో పాటు భూగర్భ జలాలు తరిగిపోతున్న నేపథ్యంలో తాగునీటి కష్టాలు పెరిగిపోతున్నాయి. కాకినాడ నగర శివారు ప్రాంతాలు, పరిసర గ్రామాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. నగరపాలక సంస్థ సరఫరా చేసే నీరు సకాలంలో రాక కాకినాడ ప్రజలు తీవ్ర అగచాట్లు పడుతున్నారు. పైప్‌లైన్ల సౌకర్యం లేని కాలనీలకు వారానికోసారి వచ్చే ట్యాంకుల నీరే ఆధారమవుతోంది. కాకినాడ నగర శివారు ప్రాంతాల్కైన సత్యదుర్గానగర్,అల్లూరి సీతారామ రాజు కాలనీ, రాఘువేంద్రపురం, శివకృష్ణా కాలనీ, హెూప్ ఐలాండ్ కాలనీలు ఏడాది కాలంగా తాగునీటి సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా సమృద్ధిగా తాగునీరు అందించగలిగే సామర్థ్యం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో కనిపించడం లేదు. అరట్లకట్ట, సామర్లకోట వేసవి జలాశయాలు గోదావరి జలాలతో నిండుకుండలా ఇప్పటికే ఉండాలి. అయితే అధికారుల తీవ్ర నిర్లక్ష్యం వల్ల సామర్లకోట వేసవి జలాశయం అడుగంటింది. ఇప్పటికే 980 ఎంఎల్‌టీ నీటి సామర్థ్యంతో సామర్లకోట జలాశయం నిండు కుండగా ఉండాలి. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల గోదావరి నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. ఇప్పటికైనా కాకినాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కళ్ళు తెరిచి సామర్లకోట వేసవి జలాశయాన్ని గోదావరి జలాలతో నింపడం ప్రారంభించాలి. లేకపోతే కాకినాడ నగరవాసులకుతాగునీటి ఎద్దడి తప్పదు. ఇంజనీరింగ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

### రూ.2 కోట్ల అంచనా వ్యయంతో
## ఈదరపల్లి వద్ద నూతన వంతెన నిర్మాణం

**- ట్రాఫిక్ సమస్య పరిష్కరించే దిశగా అడుగులు - జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడి**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అమలాపురం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ జామ్, జాప్యాలు, సమస్యలు పరిష్కరించే దిశగా ఈదరపల్లి వద్ద నూతన వంతెన నిర్మాణాన్ని రూ.2కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో సమావేశమై వంతెనకు ఇరువైపులా ప్రస్తుతం ఉన్న ఆక్రమణలను తొలగించ డానికి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ జటిల మవుతున్న నేపథ్యంలో కనీసం అంబులెన్స్ వెళ్లాలన్నా ఈ వంతెన వద్ద కష్టతరంగా మారిందని అదేవిధంగా ట్రాఫిక్ రద్దీ ఉండటంతో పట్టణ




వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి తక్షణమే కలెక్టరేట్ నుండి రూ.2 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నోఏళ్లుగా ప్రగతికి నోచుకోని రహదారులు,

- తరువాయి 2లో..

# స్పందించిన జడ్జి

**- మతి స్థిమితం లేని యువతికి వైద్యం**



**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు కప్పుకుని తిరుగుతున్న యువతికి మానవీయ కోణంలోఒక జడ్జి స్పందించగా ఆమె ఆదేశాలతో వైద్యం అందుతోంది.పైగా ఆ మతి స్థిమితంలేని యువతికిజడ్జి సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాక మామూలు స్థితికి వచ్చే పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి.కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతి స్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు కప్పుకొని అక్కడక్కడ తిరుగుతున్న యువతిని చూచానని దీంతో ఆమె ఆచూకీ గమనించాలని తమ సిబ్బందితో పాటు పోలీసులకు

- తరువాయి 2లో..

# ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

**– గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్న అదనపు ఆర్థిక సహాయం మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. భాస్కర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో లబ్ధిదారులతో గృహ నిర్మాణ పథకం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 21,584 మంది అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణాల దశలో ఉన్న లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జిల్లావ్యాప్తంగా ఉన్న సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , గృహ నిర్మాణ సంస్థ, గ్రామ మండల స్థాయి అధికారులతో కలిసి అవగాహన కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ శ్రీ ప్రశాంతి ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ఎస్సీ బీసీలకు రూ.50,000 , ఎస్టీలకు రూ.75000 ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా గృహ నిర్మాణ పనులను ఎటువంటి ఆటకం లేకుండా పూర్తి చేయాలని లక్ష్యంతో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సొంత ఇంటి కల సహకారం చేసుకోవాలన్నారు. గృహ లబ్ధిదారుల ఇంటింటి సందర్శన కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 5804 మందికి సమాచారం ఇచ్చి 5758 లబ్ధిదారులను నేరుగా కలవడం జరిగింది అన్నారు వారిలో 4409 మంది ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో గృహ నిర్మాణం చేపట్టేందుకు అంగీకరించి తెలిపారన్నారు. మే 2025 చివరి నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చెయ్యడం కోసం జిల్లాకు 6 వేల గృహాలను లక్ష్యంగా నిర్దేశించినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.జిల్లాలో 133 సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గృహ నిర్మాణం కోసం లబ్దిదారులను కలిసి అవగాహనా కల్పించే క్రమంలో పేలవమైన పనితీరుచూపడం అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఎంపిడివో లు, గృహ నిర్మాణ సంస్థ అధికారులు, క్షేత్ర స్థాయిలో అధికారులకు ఆయా సిబ్బంది వివరాలు తెలియ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో హౌసింగ్ డిప్యూటి ఈ ఈ శేఖర్ బాబు, ఇతర క్షేత్రస్థాయి అధికారులతో కలిసి పర్యటించారు.

## దేవరపల్లి మండలం కుకునూరు గ్రామంలో పునర్ రీ సర్వే పనులు

మొదటిపేజి తరువాయి

తీసుకొని సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో కూడి భూముల రీసర్వే చేపడుతున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు, రీసర్వేలో తగిన వివరాలు అందచేసి అధికారులకి, క్షేత్ర స్థాయిలో సిబ్బందికి సహకరించండి అని ఆర్డీవో రాణి సుస్మిత కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఇనస్పెక్టర్ ఆఫ్ సర్వే, సర్వే బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్పందించిన జడ్జి

మొదటిపేజి తరువాయి

తెలియజేశానన్నారు. ఆమె సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగర ప్రాంతాల్లో ఈ విధంగా తిరుగుతుందని పోలీసులు బదులివ్వడంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఈ విషయంపై ఆమెకు మానసిక వైద్యం అందివ్వాలని వైద్యులు దిశ వన్ స్టాప్ సిబ్బందికి తాను ప్రత్యేకంగా రిసెప్షన్ అనే ఆర్డర్ నిచ్చానని దీంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించిన పిమ్మట వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని, వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని, వీరి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని అండగా నిలవాలని కమలాదేవి పలికారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ప్రజలకు మరింత సేవలు

**– కాకినాడ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రజలకు మరింత సేవలు అందిస్తున్నట్లు కాకినాడ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ అన్నారు. బుధవారంరాజవొమ్మంగి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ వద్ద స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆధ్వర్యంలోమండల పరిధి పోస్టల్లో పని చేస్తున్నసిబ్బందికి అవగాహన సదస్సుఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కాకినాడ బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్ మాట్లాడితే పోస్ట్ ఆఫీస్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఇండియా పోస్ట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లి వీటి ద్వారా ప్రజలకు ఏ ఏ ఉపయోగాలు ఉన్నాయో తెలియజేయాలన్నారు. ప్రజలకు తపాలా సేవలు అందించుట కొరకు ఆర్థిక సంబంధమైన అక్షరాస్యత, అవగాహన సదస్సు ఇండియా పోస్ట్ ఆఫీస్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని రాజ్ కుమార్ అన్నారు. ఈ యొక్క అవగాహన సభకు ఇండియా పోస్ట్ పేమెంట్ సీనియర్ మేనేజర్, మేనేజర్, స్థానిక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, బ్రాంచ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమం





**– అడ్డుకోని మాల ప్రజా ప్రతినిధులు చచ్చినట్టే**
**– రాక్స్ జాతీయ అధ్యక్షుడు రత్నాకర్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు (రాక్స్) ఆర్ఎస్ రత్నాకర్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడకుండా మౌనంగా ఉండి పదవులను అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులు చనిపోయినట్టని కొవ్వొత్తి వెలిగించి సంతాపం వ్యక్తం చేశారు.బుధవారం కాకినాడ అంబేద్కర్ భవన్లో ఆర్ఎస్ రత్నాకర్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామంటూ చంద్రబాబు తప్పు చేస్తున్నారని, ఇది దేశవ్యాప్తంగా ఎస్సీలను అణగదొక్కేందుకు కుట్రని, ఇది చంద్రబాబు తెలుసుకోవాలన్నారు. ఎటువంటి సంఖ్యా కొలమానం లేకుండా ఎస్సీ సామాజికవర్గాలను విభజించడం తగదన్నారు. ఎస్సీ కులాల మధ్య వివాదాలు రేపేందుకు కేంద్ర స్థాయిలో జరుగుతున్న కుట్రని, దీన్ని తెలుగు రాష్ట్రాల సీఎంలైన చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గ్రహించాలని సూచించారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఇద్దరు సీఎంలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర ఉత్తర, దక్షిణ భారతదేశంలో ఉన్న ఎస్సీలు దీనిపై పోరాడాలని, ఈ ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని రత్నాకర్ కోరారు.ఈ సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు, రాక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎండుతున్న జలాశయం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**



కాకినాడ స్మార్ట్ సిటీ ప్రజలకు దాహార్తి తీర్చే సామర్లకోట మహర్షి సాంబమూర్తి రిజర్వాయర్ జలాశయంలో నీటి నిల్వలు పూర్తిగా అడుగంటాయి. కాకినాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులకు ముందుచూపు పూర్తిగా కొరవడడం కారణంగానే గతంలో ఎన్నడూ లేని రీతిలో వేసవికాలం ఇంకా పూర్తిగా ప్రారంభం కాకుండానే కాకినాడ స్మార్ట్ సిటీ ప్రజలు దాహార్తి సమస్యతో సతమతమవుతున్నారు. సామర్లకోట గోదావరి కాలువ నుంచి గోదావరి జలాలను ఈ రెండు జలాశయాల్లో నింపి ఇక్కడ ఫిల్టరేషన్ చేసి ఆయా ప్రాంతాలకు పైపుల ద్వారా సరఫరా చేస్తారు. గత నెల ఫిబ్రవరిలో గోదావరి జలాలతో జలాశయాన్ని నింపాలి. కానీ మార్చి 20వ తేదీ నాటికి కూడా ఈ జలాశయాల్లో గోదావరి జలాలను నింపే ప్రక్రియను కాకినాడ ఇంజనీరింగ్ అధికారులు మర్చిపోవడంపై ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇంత నిర్లక్ష్యం తగదని హితవు పలుకుతున్నారు. ప్రస్తుతం గోదావరి కాలువలో జలాల విడుదల పూర్తిగా తగ్గడం, మరికొద్దిరోజుల్లో కాలువ పూర్తిగా మూసివేయనున్నందున ఇక జలాశయాలు నింపే అవకాశాలు లేకపోయాయి అన్నట్లుగా మేధావులు చర్చిస్తున్నారు. ఇక ఏమాత్రం క్లోరినేషన్ చేయని గొట్టపు బావుల ద్వారా పంపింగ్ చేసిన నీటినే ప్రజలు తాగాల్సిన దుస్థితి పొంచి వుంది. ఫిల్టరేషన్ చర్యల కోసం కాకినాడ నగరపాలక సంస్థ ఏటా కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నా ప్రజలు ఫిల్టరేషన్ నీటికి నోచుకోకపోవడం అత్యంత విచారకరమని, ఇంజనీరింగ్ ఎస్ఈ నిర్లక్ష్యం చాలా దారుణకరమని పలువురు ప్రజలు వాపోతున్నారు.

**సామర్లకోట జలాశయంలో నీటిని నింపండి...**

జలాశయంలో నీటిని గోదావరి జిలాలతో నింపేందుకు జిల్లా కలెక్టర్ షాన్మోహన్, కమిషనర్ భావన ఐఎఎస్ కృషి చేయాల్సి వుంది. కొన్ని రోజుల్లో కాలువలకు నీటిని నిలుపుదల చేసే ఈ సమయంలో ఇప్పటికైనా మేల్కొని గోదావరి జలాలతో సామర్లకోట జలాశయాన్ని నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. పాలకవర్గం లేకపోవడం, కొత్తగా వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు ధనం మీద ఉన్న యావ...ప్రజల దాహార్తి సమస్యలపై అవగాహన లేకపోవడంతో ఈ సమస్యలు ఏర్పడ్డాయి. ఇదే తొలిసారి. ఇంత నిర్లక్ష్యం ఎప్పుడూ లేదు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు కళ్ళు తెరిచి... స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ షాన్మోహన్‌తో కలిసి విషయం వివరించి ఇరిగేషన్ అధికారులతో చర్చించి, కాకినాడ నగర ప్రజల దాహార్తి తీర్చడానికి సరైన చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈదరపల్లి వద్ద నూతన వంతెన నిర్మాణం

మొదటిపేజి తరువాయి

,కూడళ్లు, వంతెనలు మూలంగా ట్రాఫిక్ సమస్య జట్టిలమవుతోందన్నారు. నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం పట్టణంలో పురాతనమైన వంతెనలు ఉండడంతో ఈ వంతెనలు జిల్లా కేంద్రం స్థాయి ట్రాఫిక్ రద్దీకి తగ్గట్టుగా లేని దృష్ట్యా వీటిని విస్తరింప చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎన్నో ఏళ్లకాలం క్రితం బ్రిటిష్ వారు నిర్మించిన వంతెనలపైనే ప్రస్తుతం రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ సమస్య తీవ్రతరమైనదని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ అనేది రోడ్లు పై పెరుగుతున్న వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ జాప్యాల సమస్యలను సూచిస్తుందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రం అయిన నేపథ్యంలో ఆ స్థాయికి తగ్గ రాకపోకలకు అనువైన రహదారులు వంతెనలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధిక పరిమాణంలో వాహనాలు కారణంగా సమస్య ఉత్పన్నం అవుతుందని, వాహన కమ్యూనికేషన్లు మరియు డేటా ట్రాన్స్ మిషనను ఉపయోగిం చుకునే అనుకూల ట్రాఫిక్ సిగ్నల్ నియంత్రణ వ్యూహాల ద్వారా పరిష్కరించడానికి దశల వారీగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు స్థానిక ఆర్డిఓ కే.మాధవి, రహదారులు భవనాలశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.రాము, జలవనరులశాఖ డిఈ బి.శ్రీనివాస రావు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్.రాజబాబు, మున్సిపల్ కమిషనర్ కె.వి.వి.ఆర్. రాజు తదితరులతో కమిటీ వేశారు.

మీరు ఆక్రమణలను గుర్తించడంతోపాటు ఆక్రమిత స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాలు షాపులను తొలగించడానికి నివేదిక రూపొందించిన ఎడల తదుపరి తొలగింపుకు చర్యలు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో కే.కాశీ విశ్వేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ





అమలాపురం, మేజర్ న్యూస్ : కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాల( సిఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో 'సురక్షిత తీరాలు సంపన్న భారత దేశం' అనే స్ఫూర్తి దాయకమైన ఇతివృత్తంతో తీరప్రాంతాలలో జాతీయ భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా మాదకద్రవ్యాలు, ఆయుధాలు, పేలుడు పదార్థాలతో సహా అక్రమ రవాణా వల్ల కలిగే ముప్పులను హైలైట్ చేయడమే లక్ష్యంగా సైక్లోథాన్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు దళ డిప్యూటీ కమాండర్ వీ.కే.ప్రభాకర్ తెలిపారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాల సైక్లోథాన్ (సైకిల్ ర్యాలీ) బుధవారం సాయంత్రం స్థానిక గడియారపు స్తంభం జంక్షన్ వద్దకు చేరుకుంది. అనంతరం ఆర్మీ దీమ్, దేశ భక్తి గీతాలు ప్రదర్శన పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి సైక్లోథాన్ సభ్యులకు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దళ డిప్యూటీ కమాండర్ మాట్లాడుతూ సముద్ర జల మార్గం ద్వారా భారత్‌లో ప్రవేశించే ఉగ్రవాదుల చర్యలను అరికట్టడం జరుగుతుందని కేంద్ర పారిశ్రామిక భద్రత దళాల (సీఐఎస్ఎఫ్) డిప్యూటీ కమాండర్ తెలిపారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం తన 56వ వ్యవ స్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా మొట్టమొదటి గ్రేట్ ఇండియన్ కోస్టల్ సైక్లోథాన్‌ను ప్రారంభించిందన్నారు. అసిస్టెంట్ కమాండర్ ఏకే సింగ్ మాట్లాడుతూ అంకిత భావం తో కూడిన సైక్లి స్టులు 25 రోజులపాటు 11 రాష్ట్రాలను కవర్ చేస్తూ కఠినమైన ప్రయా ణాన్ని చేపట్టామన్నారు ఈ యాత్ర మార్చి 7, 2025 న ప్రారంభమైన ఈ సైక్లోథాన్ పశ్చిమ తీరంలోని గుజరాత్లోని లఖ్పత్ తూర్పు తీరంలోని పశ్చిమ బెంగాల్‌లోని బక్కలి, సైక్లిస్టులు ముంబై, గోవా, మంగ ళూరు, కొచ్చి, హల్దియా, కోణార్క్, వైజాగ్, చెన్నై మరియు పాండిచ్చేరి వంటి కీలక తీర నగరాలను దాటుకుని, మార్చి 31, 2025న కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక చిహ్నం వద్ద సైక్లోథాన్ ర్యాలీ ముగుస్తుందన్నారు అసిస్టెంట్ కమాండర్ ఎస్.కే.సప్తపది మాట్లాడుతూ మార్గమధ్యలో (సీఐఎ స్ఎఫ్) బృందాలు, పాఠశాలల విద్యార్థులు ఎన్.సి.సి. గ్రూపుల ప్రదర్శనలు సాంస్కృతిక ప్రదర్శనలతో కూడిన బహుళ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని (సీఐఎస్ఎఫ్) పౌరులను కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ కే.వి.వి.ఆర్. రాజు, పోలీస్ సిబ్బంది, సైక్లోథాన్ కమాండర్ సభ్యులు శ్రీనివాస్, శ్రీకర్ లోహియా, మాజీ సైనికులు కటకం పూర్ణ చంద్రరావు, వీరనారీలు అమ్మన్నమ్మ, వంజరాపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధరలు ఆకాశాన్ని అందుకోవడంతో మహిళలపై దాడులు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : బంగారం ధరలు ఆకాశాన్ని అందుకోవడంతో మహిళలకు భద్రత లేకుండా పోయింది. రోడ్డుపై నడచి వెళుతున్నా క్రమంలో వారి మెడలో బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్నారు. ప్రధాన రోడ్లలో సైతం బరితెగిస్తున్నారు. గురువారం కొవ్వూరు పట్టణం లో ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణం పెట్రోల్ బంక్ సమీపంలోని బైపాస్ రోడ్డు ఎ.సి.ఆర్ లాడ్జి సమీపంలో పట్టపగలు మహిళ మెడలో బంగారు గొలుసు మోటారు సైకిల్ పై వచ్చిన దొంగ లాక్కుపోయాడు. పట్టణం లోని 23 వ వార్డు చిట్టూరి వారి వీధికి చెందిన కుందుల పద్మ కుమారి వాకింగ్ చేస్తుండగా ఆరున్నర కాసుల బంగారు గొలుసు లాక్కుని పరారయ్యారు. డిఎస్పీ జి. దేవకుమార్, ఆధ్వర్యంలో పట్టణ సీఐ పి.విశ్వం సంఘటనా స్థలానికి చేరుకుని సిసీ సిమెరాలను పరిశీలిస్తున్నారు.

# ప్రభుత్వ పధకాల సమగ్ర అమలుకు నూటికి నూరు శాతం ఈ-కెవైసి పూర్తి చేయాలి



అమలాపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పధకాల సమగ్ర అమలుకు నూటికి నూరు శాతం ఈ-కెవైసి పూర్తి చేయాలనీ ఆ విధంగా చేయడం వలన పౌరులు భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ తెలియచేసారు. బుధ వారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లా రేషన్ డీలర్లకు ఈ కేవైసీ పై అవగాహన సమావేశం జిల్లా పౌర సరఫరాల అధికారి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ నెలాఖరులోగా ఈ-కెవైసి పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఆ ప్రకారం ప్రతీ రేషన్ షాపులోను రేషన్ డీలర్లు తమ ఈ పాస్ యంత్రంతో అందుబాటులో ఉంటూ, ఉదయం 8.00 నుంచి 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు డీలర్లు అందుబాటులో ఉంటారన్నారు. మార్చి 20 తేది నుండి మార్చి 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

ఇందు నిమిత్తం డీలర్లకు మంగళవారం పూర్తిస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి మండలం నుంచి డీలర్ల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నిరంతరాయంగా పొందేందుకు వీలుగా ఈ-కెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబందించి రాష్ట్రం అంతా ఒకే వెబ్‌సైట్ కాబట్టి రాష్ట్రంలో ఎక్కడి వారు అయిన సరే ఇక్కడ ఈ-కెవైసి చేయించుకోవచ్చునన్నారు. తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యద ర్శుల, గ్రామ రెవిన్యూ అధికారులు ద్వారా గ్రామాల్లో ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి అందరు ఈ-కెవైసి చేయించుకొనేలాగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, పౌరసరఫరాల ఉప తాహసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎ.షర్మిళకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎ.షర్మిళ సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ అండ్ వేలిడేషన్ ఆఫ్ అనలిటికల్ మెథడ్స్ టు క్వాంటిటేట్ డ్రగ్స్ ఇన్ బయోలాజికల్ మ్యాట్రిసెస్ బై యూజింగ్ హెచ్‌పిఎల్‌సి" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఫార్మశీ విభాగంలో లభించినది. ఎ.షర్మిళ తన సిద్ధాంత వ్యాసాన్ని గుంటురులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్ డా.కె.రవికుమార్ మరియు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.మల్లిఖార్జున ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## 'ఆదిత్య' నర్సింగ్ కాలేజిలో స్కిల్ ఇంటర్నేషనల్ కెరీర్‌పై అవగాహనా సదస్సు



కాకినాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ నైపుణ్య అవగాహన కార్యక్రమము ఆదిత్య నర్సింగ్ కళాశాలలో బుధవారం జరిగింది. జర్మనీలో లభించే ఉద్యోగ అవకాశాలు, వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, వారి భవిత యొక్క అభివృద్ధి, ముఖ్యముగా వైద్య ఆరోగ్య రక్షణ క్షేత్రములో అనేక విషయములపై సమగ్ర అవగాహనా సదస్సు జరిగింది.

ఈ కార్యక్రమంలో జర్మనీ క్లయింట్ విక్టోరియా, స్కిల్-బీ ఉజ్వల, ఎ.డి.స్కిల్-బీ నేహ, ఆదిత్య నర్సింగ్ కాలేజి డైరెక్టర్ డాక్టర్ ఎన్. సుగుణా రెడ్డి మరియు ఇతర బోధనా సిబ్బంది, కాలేజి ఎ.డి.ఎస్.డి.ఏ. కె. యశోద కృష్ణ, ఎస్.డి.సి.వై.పి. ప్రేమకుమార్, ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

## ఈ నెల 25వ తేదీ నుండి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 25వ నుండి సీతపల్లి మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం సీతపల్లి గ్రామంలో వేంచేసియున్న మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి విశ్వావసు నామ సంవత్సర ఉగాది జాతర మహోత్సవములు 25-3-2025 వ తేదీ నుండి 29-3-2025వ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఘనంగా జరుగుతాయని కార్య నిర్వహణ అధికారి సత్య రమేష్ తెలియజేశారు. ఈసందర్భంగా మాతృశ్రీ గడి బాపనమ్మ జాతర మహోత్సవములు పోస్టర్ ను రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ ఆవిష్కరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి గండేపూడి సత్య రమేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఆలయ మాజీ చైర్మన్ పండా బాబి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిదీ





**– సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ**

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే బాధ్యతమనందరిపైఉందని రంప చోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏజెన్సీ మండలాల తాసిల్దార్లు, అల్లూరి సీతా రామరాజు జిల్లా జిసిడిఓ,మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,ఎన్జీవో ప్రతినిధులు,పోలీసుఅధికారులతో బాల్య వివాహాలు, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలనపై రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో టీనేజీ ప్రెగ్నెన్సీలు, బాల్యవివాహాలు నిర్మూలించే విధంగా గ్రామ పంచాయతీ సచివాలయాలపరిధిలో అందరికీ అవగాహన కల్పించాల న్నారు. సెలవుల్లో బాలికలు ఇండ్లకు వెళ్ళినప్పుడు టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాల్యవివాహాలు నిర్మూలన కొరకు బాలికల తల్లిదండ్రులకు, ఆయా గ్రామాలకు చెందిన బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అమ్మాయిలకు మహిళ టీచర్లు, అబ్బాయిలకు జెంట్స్ టీచర్లు అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాల లోపు బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారి జాబితా తయారుచేసి సమర్పించాలని, అదేవిధంగా స్కూల్లో జాయిన్ చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బాల బాలికలు విద్యపై దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అన్ని గ్రామాలలో అంగన్వాడీ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖలు అందరూ కలిసి అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 18 సంవత్సరాలలోపు బాలికలు ఎంతమంది ఉన్నది ముందుగా తెలుసుకోవాలన్నారు. ఏజెన్సీలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నా అదేవిధంగా తెలిసిన వెంటనే సంబంధిత ఐసిడిఎస్ అధికారులకు, పోలీస్ స్టేషనుకు తెలియ పరిస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేసుకున్న వారికి టీనేజీ ప్రెగ్నెన్సీ వలన (గర్భం దాల్చిన) బాలికలు రానున్న రోజుల్లో ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడతారని, అదేవిధంగా చట్ట రిత్యా నేరమన్నారు. ఏజెన్సీలో ప్రతీ పంచాయతీ సచివాలయాలు పరిధిలో టీనేజీ బాలికలకు డ్రాయింగ్, చదువు, స్పోర్ట్స్ పై దృష్టి పెట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఐసిడిఎస్ అధికారులు బాల్య వివాహాలు నిర్మూలన, టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలన కొరకు అందరూ కలిసికట్టుగా ఒక షెడ్యూల్ ప్రకారం పర్యటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏజెన్సీ మండలాల తాసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, వేణుగోపాల్, కె. సూర్యనారాయణ, కరక.సత్యనారాయణ, పి.రామకృష్ణ, బాలాజీ, ఏఎస్ సత్యనారాయణ,డిప్యూటీతాసిల్దార్ ఎన్.వి.సత్య నారాయణ, ఎంపీడీవోలు యస్. శ్రీనివాసరావు, కెఆర్. విజయ, మడకం బాపన్న దొర, యాదగిరి ఈశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, బాపన్న దొర,తాతఅబ్బాయి దొర, ముత్యాలరావు, వై.వెంకన్న, పి.శ్రీనివాసరావు, టి.సూరారెడ్డి,పోలీస్ అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో పార్టీ బలోపేతం చెయ్యాలి

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల సమావేశం బుధవారం ఉదయం 11. 00 గంటలకు ట్రెజరీ కాలనీలో పోనుగుపాటి చిన్నసుబ్బరావు బీజేపీ ఆఫీసు నందు జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. కాకినాడ సిటీలో ఉన్న 4 మండల కమిటీ సభ్యులతో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి బూత్ కమిటీలు మరియు మండలాల కమిటిలు పూర్తి చెయ్యాలని రాబోయే రోజుల్లో కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు జరుగబోతున్న సందర్భంలో ప్రతి వార్డులో పార్టీ బలోపేతం చెయ్యాలని దిశనిర్దేశం చేశారు. అలాగే ఈమధ్యకాలంలో స్వర్గస్థులు అయిన బీజేపీ సీనియర్ నాయకులు నేతి గోపాలకృష్ణకి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య, దాట్ల సూర్యనారాయణ రాజు, సాలగ్రామ లక్ష్మిప్రసన, తుమ్మల పద్మజా, పైడా వెంకటనారాయణ, కొక్కిలాగడ గంగారాజు, గొడి వెంకట్ సత్యవతి, పెండెం శ్రీదేవి, దువ్వూరి సుబ్రహ్మణ్యం, చోడిశెట్టి రమేష్ బాబు, సదానాని, పానకల రామకృష్ణ, చెక్క రమేష్, కవికొండల చలపతి, త్రినాద్ దేవ్, గొల్లపల్లి శివ, పేరూరి మాధవి, గానాల భాగ్యలక్ష్మి, జ్యోతుల రాజేష్, దొడ్డి వీరేంద్ర, కళ్యాణ్, మోసలిగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూతరేకులు తయారీలో మెలుకువలు పాటించాలి

**– ఎలక్ట్రానిక్ యంత్రాలతో పుతారేకులు తయారీపై శిక్షణ**
**– జీఎం మారుతి**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మారుతున్న కాలానికి అంగుణంగా పుతారేకులు తయారీలో మహిళలు మెలుకువలు నేర్చుకోవాలని ఉభయ గోదావరి జిల్లాల ఫుడ్ ప్రోసిసింగ్ జనరల్ మేనేజర్ మారుతి అన్నారు. డిఅర్‌డిఏ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ బుధవారం ఆత్రేయపురం రావి చెట్టు సెంటర్ నందు ప్రారంభించారు. నూతన విధానంలో పూతరేకులు తయారీ విధానం డెమో ను మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, ఉభయ గోదావరి జిల్లాల ఫుడ్ ప్రాసెసింగ్ జనరల్ మేనేజర్మారుతిప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి డ్వాక్రా మహిళలకు పాల్గొని నూతన విధానంలో, ఎలక్ట్రికల్ మిషన్ ద్వారా పూతరేకుల తయారీపై అవగాహన కల్పించారు. డ్వాక్రా మహిళలకు నూతన విధానంలో పూతరేకులు మిషన్ ద్వారా చేయుటకు మహిళలకు రుణ అవకాశం ఇవ్వనున్నట్లు తెలిపారు. యూనిట్ కు లక్ష నుండి పది లక్షల వరకు డిఆర్డీఏ ద్వారా 35 శాతం సబ్సిడీతో రుణాలు అందించనున్నట్లు తెలిపారు.ఈ సదుపాయాన్ని



ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ప్రతి మహిళకు అందిస్తామని తెలిపారు.ఈసందర్భంగా మిషన్స్‌పై పుతరేకులు తయారీలో మహిళలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ పి.ఈశ్వర్, ఏపిఎం గంగాధర్, సిసి పైడ్రాజు, యానిమేటర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై చింతూరు పిఓకు వినతి



**ఎటపాక, మేజర్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో వున్నా రహదారి మరమ్మతులు, నూతన రహదారి నిర్మాణాలు, త్రాగునీటి సమస్య ఇలా పలు సమస్యలపై ఎటపాక జడ్పిటిసి ఉబ్బా సుస్మిత చింతూరు ఐటీడీఏ పిఓ కి బుధవారం వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉబ్బా సుస్మి త మాట్లాడుతూ రహదారులు మరమ్మతులు గురయ్యాయని, మర మ్మతులు గురైన రహదారులపై ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మరమ్మతులకు గురైన రహదా రులను మరమ్మతులు చేపట్టాలని, నూతన రహదారుల నిర్మాణం చేపట్టాలని, ముఖ్యంగా ప్రజలు ఎక్కడైతే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారో, అక్కడ ఆ సమస్యను పరిష్కరించాలని, అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు.

## ఆక్వా ఉత్పత్తులను పెంచేందుకు అవసరమైన చర్యలు



**తాళ్ళరేవు, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఆక్వా ఉత్పత్తులను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. బుధవారం తాళ్లరేవు మండలం కోరంగి గ్రామంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్వై) కింద బయో ఫ్లాగ్ యూనిట్ ద్వారా వనామి రొయ్యలను సాగు చేస్తున్న ఔత్సాహిక ఆక్వా రైతు కూడూరి ఆదినారాయణ ఆక్వాక్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..రైతు ఆదినారాయణతో మాట్లాడి బయో ఫ్లాగ్ విధానంలోని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లాలో సుదీర్ఘమైన సముద్రతీరం ఉండడంతో ఆక్వా పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులను ఆధునిక సాగు విధానాలపై ప్రోత్సహించేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన సాగు విధానాలను సాధారణ రైతులకు కూడా అందుబాటులోకి తీసుకువస్తే ఆక్వా ఉత్పత్తులను మరింత పెంచేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్విని చేసుకుంటు జిల్లాలో ఆక్వా ఉత్పత్తిలో పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణా రావు, ఏడి ఎం.లావణ్య, ఎఫ్డీవో డా. జీ.గోపి, తాళ్ళరేవు తహసీల్దార్ త్రినాధరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామి హుండీ లెక్కింపు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 4 నెలల 21 కాలానికి రూ.7,11,464లు, ఉమా కమాండలేశ్వరస్వామి హుం డీ ఆదాయం 2 నెలల 11 రోజులు కాలానికి రూ.1,27,525లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, తనిఖీదారు దేవదాయ ధర్మదాయ శాఖ టి.వి.ఎస్.ఆర్. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గృహాన్ని ముట్టడి



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఎస్సీవర్గీకరణపై తాజాగా క్యాబినెట్ సమావేశం ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ మాల మహానాడు నాయకులు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గృహాన్ని శాంతి యుతంగా ముట్టడించే కార్యక్రమాన్ని కాకినాడ అచ్చంపేట ఎడిబి రోడ్డులో పోలీసులు అడ్డగించారు. అలాగే నియోజకవర్గంలో పలువురు మాల మహానాడు నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేసి నిర్బంధించారు. ఎమ్మెల్యే గృహం వద్ద నిరసన తెలిపేందుకు వెళ్లిన రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు లింగం శివప్రసాద్, మాల జేఏసీ అధ్యక్షులు బుంగ సతీష్ కుమార్‌లతో పాటు పలువు నాయకులను పెద్దాపురం డిఎస్పి డి.శ్రీహరి రాజు,స్థానిక సీఐ కృష్ణ భగవాన్, పెద్దాపురం ఎస్సై మౌనికలు మార్గమధ్యలో అడ్డగించారు.వారితోమార్గ మధ్యలో అచ్చంపేట ఏడిపి రోడ్డు మీదనే మాలమహానాడు నాయకులు ధర్నా నిర్వహించారు.

అనంతరం జేఏసీ నాయకులు సామర్లకోట తాసిల్దార్ కార్యాలయం చేరుకుని నిరసనను తెలియజేసి తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ఆర్టికల్ 341 ను తుంగలో తొక్కి ప్రభుత్వం వర్గీకరణ అములకు ఆమోదం తెలిపిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులు ఉండగా రాష్ట్రంలో కూడా బిజెపి మొండు వైఖరి పాలనగా కొనసాగుతుందన్నారు.గతంలో సుప్రీంకోర్టు ధర్మాసను ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ తగదని ఉండగా, ప్రస్తుత అదే సుప్రీంకోర్టు మరో బెంచ్ న్యాయమూర్తులు ఆర్టికల్ 341ను తుంగలో తొక్కి ఐక్యంగా జీవిస్తున్న మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి విడదీయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

అవసరమైతే రిజర్వేషన్ శాతాన్ని పెంచి మాల మాదిగలకు ప్రభుత్వం న్యాయం చెయ్యాలాన్నారు. అలా గాక వర్గీకరణ అవసరం అనుకుంటే దేశావ్యాప్తంగా వర్గీకరణ ఒక్కసా రిగా అమలయ్యేలా అత్యున్నత న్యాయస్థానం తీర్పునివ్వాలని డిమాండ్ చేశారు. ముట్టడిలో భాగంగా పోలీసులు అదుపులోకి తీసుకొన్న వారిలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్,మాలమహనడు రాష్ట్ర కార్యదర్శి బత్తిన అచ్చురావు,దళితప్రజా చైతన్యం వ్యవస్థాపకుడు బుంగా సతీష్ కుమార్,దళిత యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాకర ప్రసాద్ బాబు, సర్పంచ్ బుంగా శేఖర్ ,మాజీ బంగారు కృష్ణ,పెద్దాపురం నియోజకవర్గ బి ఎస్ పి ఇంచార్జి పెయ్యాల అరుణ్ కుమార్,గొల్లపల్లి చక్రధర్,లింగం గంగాధర్,నీలం నాగేంద్రప్రసాద్,నడిపల్లి వసంత్ ,కొడగళ్ల ప్రసాద్,పిట్టా మోసే తదితరులు పాల్గొన్నారు

# 'రెడ్ క్రాస్ హోమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్'ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ హోమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ (ఓల్డేజ హోమ్) ను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ రామారావుతో కలిసి సందర్శించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలు, ఇతర వసతులను ఈ సందర్భంగా వైడీ రామారావు..జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వాత్సల్య హోమ్ ఫర్ సీనియర్ సిటిజన్స్ గదులను పరిశీలించి, వృద్ధులతో ముచ్చటించారు.



అనంతరం జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కాకినాడ సాంబమూర్తి నగర్‌లో నిర్వహిస్తున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమం ప్రత్యామ్నాయ భవనాల పరిశీలనలో భాగంగా తిమ్మాపురంలోని రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ అంధుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అంధ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, కల్పిస్తున్న ఇతర సదుపాయాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేరుగా అంధ విద్యార్థులతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో అంకితభావంతో ఇండియన్ రెడ్ క్రాస్ చేస్తున్న వివిధ సేవల పట్ల సంతృప్తిగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్‌కి, అంధ విద్యార్థులకు రెడ్ క్రాస్ సిబ్బంది ఆహ్లాదకరమైన వాతావరణంలో అమూల్యమైన సేవలు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అదే విధంగా కాకినాడ సాంభమూర్తి నగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంకి ప్రత్యామ్నాయ భవనం నిమిత్తం కాకినాడ పట్టణంలోని వివిధ భవనాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ్ గోపాల్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్‌కు ఆదిత్య విద్యార్థుల ఆహ్వానం



**– ఆమె ధైర్యం స్ఫూర్తిదాయకం అందుకే ఆమె ధీరవనిత**
**– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతరిక్ష వ్యోమగామి ధీరవనిత సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలికినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలియజేశారు. అంతరిక్ష వ్యోమగామి సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలుకుతూ ఆమె విజయానికి అభినందనలు చెబుతూ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈరోజు ఒక సుదినం అని అన్నారు. తొమ్మిది నెలలు ఒంటరిగా శూన్యంలో , బ్రతికే ఆశ ఉందో లేదో తెలియని చీకట్లో ఆమె స్థైర్యం, ఆమె ధైర్యం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. విద్యార్థి యువత పట్టు వదలకుండా ధైర్య సాహసాలతో విజయం వైపు ప్రయాణం చేయాలని,సునీతా విలియమ్స్ ధీరత్వం మార్గదర్శకమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి , కంప్యూటర్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు కళ్యాణ్, నాని, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి దర్శించుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న ఆంజనేయస్వామి గుడివద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలు, మరియు అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, పిటి ప్రసాద్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, నరేష్ ఇతరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లతో మా పొట్ట కొడుతున్నారు

**– విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకుల ఆవేదన**
**– నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందించిన యూనియన్ నాయకులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** స్మార్ట్ మీటర్లు బిగిస్తూ... ఏళ్ల తరబడి సంస్థను నమ్ముకుని విద్యుత్ మీటర్ రీడింగ్లు తీస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న వేలాది మంది పొట్ట కొడుతున్నారని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 19వ తేదీ బుధవారం నిడదవోలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ అప్పారావు కి మీటర్ రీడర్స్ తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సందర్భంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే ప్రమాదం వుంది అన్నారు. విద్యుత్ సంస్థను నమ్ముకొని గత ఇరవై మూడు సంవత్సరాలనుండి స్పాట్ బిల్లింగ్ చేసుకొని చాలీచాలని జీతాలతోసంస్థను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నాము అని ఇప్పుడు తమ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తమ కుటుంబాలకు న్యాయం చేయమని వినతిపత్రం ఇచ్చామని నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి. బి. స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి ప్రసాద్ మరియు పెరవలి సెక్షనరీడర్స్,నిడదవోలు సబ్ డివిజన్ రీడర్స్,గోపాలపురం సబ్ డివిజన్ రీడర్స్, తాళ్లపూడి సెక్షన్ రీడర్స్, జిల్లా ఉపాధ్యక్షులు జాకబ్, మల్లేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి. దుర్గారావు, ప్రకాష్, శ్రీనివాస్ మరియు పెరవలి సెక్షన్ నాగు, నరేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పోస్టల్ ద్వారా వినతి పత్రాలు



**సామార్లకోట, మేజర్ న్యూస్ :** స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రంలో క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి టెండర్లలో తమకు అన్యాయం జరిగేలా టీడీపీ.నాయకులు వ్యవహరిస్తున్నారని తమకు న్యాయం.చేయాలని కోరుతూ బుధవారం సామర్లకోట హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి రాష్ట్రపతి ముర్మ్ కు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాలు పంపారు..ఈ సందర్భంగా ప్రస్తుత క్యాంటీన్ నిర్వాహకుడు.కుక్కల అప్పారావు మాట్లాడుతూ ఈ క్యాంటీన్ ద్వారా తమ కుటుంబం జీవనోపాధి పొందుతున్నానని తనకు కాదని వేరే వాళ్లకు క్యాంటీన్ అప్పగించేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని తనకు న్యాయం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో లింగం శివ,నేతల హరిబాబు,మహిళలు పాల్గొన్నారు.

# పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

**– ఆర్డీ నాగవరహాల రావు**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ నాగ నరసింహారావు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏలేశ్వరం నగర పంచాయతీ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు జిల్లాలకు సంబంధించిన మున్సిపాలిటీలకు గత సంవత్సరం జూన్ మొదటి వారం నుండి ఆయన రీజనల్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఆయన బాధ్యతలు చేపట్టినాటి నుండి ఇప్పటివరకు 31 మున్సిపాలిటీలలో 29 మున్సిపాలిటీలను సందర్శించినట్లు చెప్పారు. ప్రధానంగా మున్సిపాలిటీలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, దోమల నిర్మూలన వంటి వాటిపై ప్రత్యేక సూచనలు అందించడం జరిగిందన్నారు. అన్ని మున్సిపాలిటీలను స్థానికంగా కుక్కలు బెడద ఎక్కువగా ఉందని దీనిపై ప్రభుత్వం స్పందించి ప్రాంతీయంగా ఆసుపత్రులను ఏర్పాటు చేసి ఆయా ఆసుపత్రుల్లోకి కుక్కలను తరలించి పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్సలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ ప్రాంతానికి సంబంధించి ఆసుపత్రి తుని పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట బోర్లు, వాటర్ ట్యాంకులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు వీధిలైట్లు ప్రైవేట్ కాంట్రాక్టర్లు నిర్వహణ చేయడం జరిగిందని ప్రస్తుతం మున్సిపాలిటీ స్వయంగా వీధిలైట్లను పరివేక్షిస్తున్నటి చెప్పారు. నూతనంగా పురమిత్ర యాప్ ద్వారా అనేక సేవలు పొందేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ యాప్ ద్వారా ఇంటి పనులు చెల్లించడంతోపాటు, పన్నులను యాప్ ద్వారా చెల్లించేందుకు వీలు కల్పించారన్నారు. అలాగే పురసేవలు మరింత విస్తృత పరిచేందుకు వీలుగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ప్రజారోగ్యం తదితర శాఖలకు సంబంధించిన సేవలు అవసరమైన వారు ఆ యాప్ ద్వారా ఫోటో పంపినట్లయితే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ టెక్నాలజీ ద్వారా ఆయా శాఖలకు బదిలీ చేపడుతుందన్నారు. నేరుగా 24 గంటల్లోపు సమస్య పరిష్కరించబడు తుందని ఆయన చెప్పారు. స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారుల పనితీరు బాగానే ఉందని సంతృప్తిని వ్యక్తం చేశారు. పన్నుల వసూలు తదితర అంశాలలో అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 63% వరకు పన్నుల ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చబడిందన్నారు. స్థానిక మున్సిపాలిటీలో కార్మికుల కొరత ఉందని మున్సిపల్ చట్టం ప్రకారం ప్రతి 500 మందికి ఒక కార్మికుడు ఉండాల్సిన అవసరం ఉండగా 35 వేల మందికి 70 మంది కార్మికుల అవసరం కాగా కేవలం 35 మంది మాత్రమే ఉండడం తమ దృష్టికి వచ్చింది అన్నారు. ప్రస్తుతం సాధారణ నిధుల నుంచి జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. కార్మికులను పెంచాలంటే మున్సిపాలిటీ ఆదాయం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నగర పంచాయతీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి అధికారులకు సహకరిస్తూ నగర అభివృద్ధికి తోడ్పాటునందించాలని మునిసిపల్ రీజినల్ డైరెక్టర్ నాగ నరసింహారావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు లబ్ధిపై అవగాహన కల్పించాలి

**– హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో అదనపు లబ్ధిపై లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని పెద్దాపురం డివిజన్ హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా తెలిపారు. బుధవారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని హౌసింగ్ ఏఇలకు, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు, వార్డు ఎనిమినిటి సెక్రటరీ లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇఇ తెలుపుతూ ఎస్.సి, బి.సి. లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్.టి. లబ్ధిదారులకు రూ.75వేలు, ఎస్సీలలో అట్టడుగున జీవిస్తున్న (పి.వి.టి.జి) లబ్ధిదారులకు రూలక్ష రూపాయలు అదనంగా అందజేయడం జరుగుతుందని, ఈ లబ్ధిని విడతల వారీగా బేస్‌మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, కంప్లీషన్ లెవెల్‌లో లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణాలు త్వరితగతిని చేపట్టి పూర్తి చేయించే



బాధ్యత సిబ్బందిపై ఉందని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఇ బి.సువర్ణరాజు, ఏఇలు ఒగ్గు శ్రీను, అత్తిలి.ప్రసాద్, ఐ.వి.వి.సురేష్ కుమార్, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యనారాయణమూర్తి, పెద్దాపురం మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, మెప్మా సిబ్బంది, నియోజకవర్గంలోని పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2025

**– ఓవర్ అల్ ఛాంపియన్ రఘు ఇంజనీరింగ్ కళాశాల విశాఖపట్నం**

**– రన్నరప్ ఎస్.ఆర్.కె.ఆర్. భీమవరం**



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5" పోటీలు విజయ వంతంగా ముగిశాయి అని ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో -ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రంలో గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు తమిళనాడు రాష్ట్రం నుంచి కూడా ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్ లు పాల్గొన్నారు. 19.03.2025న ఎండురన్స్ పోటీలకు ముఖ్య అతిధిగా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అఫ్ అడ్వాన్స్ ఇంజనీరింగ్ గ్రూప్ డాక్టర్ గంగా రెడ్డి హాజరై పోటీలనుజండా ఊపి ప్రారంభించారు. మధ్యాహ్నం 2-30 నుంచి 3-30 వరకు హెూరాహెూరీగా సాగిన ఎండురన్స్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ విజేతల్ని డిప్యూటీ ప్రో -ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ పోటీలో మొదటి బహుమతిగా రఘు ఇంజనీరింగ్ కాలేజ్,విశాఖపట్నం, రన్నర్ అప్ గా ఎస్.ఆర్.కె.ఆర్ భీమవరం వారు గెలుపొందారు . ఓవరాల్ ఛాంపియన్ షిప్ విన్నర్‌కి 75 ,000 రూపాయలు మరియు రన్నర్ కి 50,000 నగదు, ఎండురన్స్ విన్నర్‌కి 50 ,000 రూపాయలు మరియు రన్నర్ కి 25,000 నగదు బహుమతి గా అందించారు.. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి మరియు ఇతర విభాగాధిపతులు ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి, ప్రాజెక్ట్ అసోసియేట్ ఎం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హౌస్ అరెస్ట్ చేసి ఉద్యమాన్ని ఆపలేరు

**– మాల మహానాడు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** హౌస్ అరెస్ట్‌లు చేసి ఉద్యమాన్ని ఆపలేరని మాల మహానాడు నాయకులు నేతల హరిబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదించడం పట్ల రాష్ట్ర మాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు వ్యతిరేకంగా నిరసనగా శాసన సభ్యులకు ఇళ్ళ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సామర్లకోట బలుసుల పేటకు చెందిన దళిత యువజన సంఘం కౌన్సిల్ నేతల హరిబాబు,జై భీమ్ దళిత ప్రజా వేదిక రాష్ట్ర కార్యదర్శి భీపల్లి పండు తదితర దళిత నాయకులను బుధవారం హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భ ంగా నేతల హరిబాబు తదితర దళిత నేతలు మాట్లాడుతూ తాత్కాలికంగా హౌస్ అరెస్ట్‌లో చేసి ఉద్యమాన్ని ఆపలేరని, మాలాంటి ఉద్యమకారులు చాలా మంది ఉన్నారని తెలిపారు.మరో పక్క దళితులు నిరసన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఇంటి వద్ద సామర్లకోట సి.ఐ కృష్ణ భగవాన్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# ఈ నెల 21న పిఠాపురంలో మినీ జాబ్ మేళా




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 21న పిఠాపురం పాలిటెక్నిక్ కళాశాల నందు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి సంస్థ అధికారి శ్రీనివాస్ మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం. కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా లోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు పిఠాపురంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపనీలు (టీమ్ లీజ్ ),పేటీఎం, ఎల్ఐసి ఆఫ్ ఇండియా కంపెనీలు) హాజరుకానున్నాయని, వీటిలో గల వివిధ ఉద్యోగాలలో పనిచేయడానికి పదో తరగతి, ఇంటర్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని అన్నారు. " జాబ్ మేళా" కు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. సదరు " జాబ్ మేళా"కు రెజ్యూమెలతో పాటు ఆధార్, ఇతర సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో... ఈనెల 21 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ వద్దకు రావాలని, మరిన్ని వివరాలకు "86399 51441," 99491 56583" సంప్రదించాలన్నారు.

# అన్నవరప్పాడు వెంకన్నను దర్శించుకున్న యాదగిరిగుట్ట ప్రధాన అర్చకులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మార్చి 19వ తేదీ మంగళవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ ఆచార్యులు కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నవరప్పాడు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అర్చకులు ఆయనకు సాదరస్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందించారు.

# పిఠాపురంలో "చేయూత" నిత్యాన్నదానం ప్రారంభం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో... గర్భిణీ స్త్రీలకు, రోగి సహాయకులకు నిత్య అన్నదానం అందించే కార్యక్రమాన్ని కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదవాడి ఆకలి తీర్చాలని ఎంతో మందికి అన్నం పెట్టిన ఆంధ్ర అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాన్ని పిఠాపురంలో మొదలుపెట్టి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన చేయూత సంస్థ ఫౌండర్ మొండి రవికుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేయూత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో మందికి సహాయం అందిస్తున్నాయి అని సంస్థ కి ఏ విధమైన సహాయ, సహకారాలు కావాల్సిన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.సుజాత మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయం చేస్తున్న చేయూత సంస్థకి ధన్యవాదాలు తెలియజేశారు. సహకరించిన జిల్లా వైద్య అధికారిణికి, జిల్లా కలెక్టర్ కీ ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,చేయూత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ అలీమ్, సభ్యులు చింతా పవన్ కళ్యాణ్, ఆస్పత్రి సిబ్బంది, సీబీఆర్ విద్యార్థులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, నాయకులకు పుర ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు పిఠాపురం చేయూత టీం సభ్యులు దయా సాగర్, సుంకర అనిల్, కట్టా నాగేశ్వర రావు, సియాదుల శ్రీమాన్ నారాయణ (కార్యక్రమ వ్యాఖ్యాత), కాకి రాంబాబు ధన్యవాదములు తెలియచేశారు. ఈ చేయూత నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 8639727476 కీ సంప్రదించవచ్చు అని తెలియచేశారు.

# వట్టిగడ్డలో డ్వాక్రా మహిళలకు తెలియకుండా వారి ఖాతాల్లో రెండు కోట్ల 63 లక్షల జమ

**– స్థానిక్ యూనియన్ బ్యాంక్ అధికారులు నిర్వాహకంతో మహిళలు ఆందోళన**

**– వెలుగు అధికారులు విచారణలో వెల్లడైన వైనం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని వట్టిగడ్డ గ్రామంలో33 డ్వాక్రా గ్రూపులు ఉండగా వాటిలో 15 డ్వాక్రా గ్రూపులకు వారి ప్రమేయం లేకుండా యూనియన్ బ్యాంక్ అధికారులు రెండు కోట్ల 63 లక్షలరుణాల మంజూరు చేయడంతో మహిళలు ఆందోళన చెందడంతో వెలుగు అధికారులు బుధవారం గ్రామానికి వెళ్లి ఈ మేరకువిచారణ చేపట్టారు. వెలుగు ఏపీఎం రామాంజనేయులు, సీసీలు, ఎం ఎం ఎస్ లీడర్లు ఆధ్వర్యంలో వట్టిగడ్డ డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి విచారణ జరుపుగా ఎటువంటి అనుమతులు, తీర్మానాలు లేకుండా బ్యాంకులో రుణాల మంజూరు చేసి డ్వాక్రా సంఘాల్లో జమ చేయడం, తిరిగి తీసేయడం వంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించామని ఏపిఎం వీరాంజనేయులు తెలిపారు. 33 గ్రూపులో 15 గ్రూపులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి గ్రూపు సభ్యులకు తెలియకుండానే 2 కోట్ల 62 లక్షల 98 వేలు లావాదేవులు జరిగినట్లు గుర్తించామన్నారు. దీంట్లో ఈ 15 గ్రూపులకు సుమారు 51000 వడ్డీ పడినట్లు ఆయన తెలిపారు. అయితే ఈ అవతవకలకు బ్యాంకు మేనేజర్ కు వివో లీటర్లు సపోర్ట్ చేయడం జరిగిందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే వివో లీడర్ ని తొలగించాలంటూ డ్వాక్రా మహిళలు వెలుగు అధికారులును కోరారు అలాగే తమ సమస్యలను పరిష్కరించాలంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్ర శాసనసభను సందర్శించిన కాకినాడ నన్నయ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు

**రాజానగరం, మేజర్ న్యూస్ :** అమరావతిలో జరుగుతున్న రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలలో అదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎమ్మెస్ఎన్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు అసెంబ్లీ మరియు శాసన మండలిని బుధవారం సందర్శించారు. ఇటీవల శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శాసనసభ సమావేశాలను విద్యార్థులు సందర్శించుటకు అనుమతించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ పి.జి పొలిటికల్ సైన్స్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు అసెంబ్లీ మరియు మండలిని అధ్యయన యాత్రలో భాగంగా సందర్శించారు. కోర్స్ కోఆర్డినేటర్ డా.జోసెఫ్ స్టీఫెన్ ఆధ్వర్యాన రాష్ట్ర శాసనసభ మరియు శాసనమండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ, అసిస్టెంట్ ప్రిన్సిపల్ ఎం పోచయ్య విభాగ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్శన యాత్రలో విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కె. హరిబాబు, డాక్టర్ ఎం. గోపి మరియు పొలిటికల్ సైన్స్ స్టూడెంట్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆటపాటలతో చదువు నేర్పించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతీ అంగన్వాడీ కేంద్రాలు ద్వారా బాల బాలికలకు ఆటపాటలతో కూడిన చదువు నేర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సూచించారు. రంపచోడవరం మండలం రంప గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఐటీడీఏ పీవో సింహాచలం బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో బాల బాలికలకు ఆటపాటలతో కూడిన చదువులు నేర్పించాలన్నారు. రంప అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది అడిగి, ప్రతీరోజు ఏ ఆహారం పిల్లలకు ఇస్తుంది ఆయన ఆరా తీశారు. అలాగే అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాల బాలికలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు రక్తహీనత లేకుండా ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారం గుడ్లు, పాలు, చెక్కీలు నిర్దీత సమయంలో అందజేయాలన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రానికి గుడ్లు, పాలు, బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు వెండర్లు ఏ విధంగా సరఫరా చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన రిజిస్టర్లు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించడం జరిగింది. పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను ప్రీ స్కూల్ ద్వారా అందిస్తున్న అంగన్వాడీ టీచర్ సేవలను పిఓ సింహచలం అభినందించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది బాల బాలికలతో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడారు.

## జి.శంకరరావుకు జెఎన్టీయుకె పిహెచ్.డి



కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.శంకరరావు సిద్ధాంత వ్యాసం "ఎన్హాన్సింగ్ ద నెట్వర్క్ సెక్యూరిటీ బై డిటెక్షన్ అండ్ మిటిగేషన్ ఆఫ్ నెట్వర్క్ బేస్ట్ డిఓఎస్/డిడిఓఎస్ అటాక్స్ ఇన్ నెట్వర్క్ ట్రాఫిక్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ టెక్నిక్స్" జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్.డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. జి.శంకరరావు తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం లోని గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.కృష్ణ సుబ్బారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఇసుక స్టాక్ పాయింట్లు సందర్శించిన టాస్క్ ఫోర్స్ బృందం





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పొడగట్లపల్లి ఊబలంక ఇసుక ర్యాంపు ల నందు నిల్వ చేసిన ఇసుకను బుధవారం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి.శ్రీకర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ బృందం విస్తృత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్లు వద్ద ఉన్న ర్యాంపు నిర్వాహకులు నుండి రికార్డులను ఈ బృందం పరిశీలించింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ విధమైన ఒక తవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

ఈ బృందంలో తాసిల్దార్ బి.ముక్తేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి మహేశ్వరరావు,రవాణాశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దాపురం ఎమ్మెల్యే పై లేని పోని ఆరోపణలు చేస్తే**

# సహించేది లేదు



**– టిడిపి ఎస్సీ నాయకులు**

**సామర్లకోట, మేజర్న్యూస్ :** సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో గల క్యాంటీన్ టెండర్లలో మా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రమేయం ఉందంటూ వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను టీడీపీకి చెందిన ఎస్సీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సామర్లకోట టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ విస్తరణ శిక్షణ కేంద్రంలో గత 10 సవత్సరాలుగా కుక్కల అప్పారావు అనే వ్యక్తి అధికారులను బెదిరించి క్యాంటీన్ నిర్వహిస్తున్న దని దీనిపై ఫిర్యాదు చేయగా టెండర్లు.పిలవాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో టెండర్లు పిలవడం జరిగిందని అన్నారు.ఈటీసీ ప్రిన్సిపాల్ సెలవులో వెళ్లిన కారణంగా టెండర్లు ఓపెన్ చేయలేదని దీంతో వైసీపీ నాయకులు ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎమ్మెల్యే పై లేని పోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.. కార్యక్రమంలో అందుగుల జార్జి చక్రవర్తి.తాతపూడి కృష్ణబాబు,కాళ్ల రవీంద్ర బాబు, గుడాల కుమార్ శంకర్, పోలేపల్లి బాబీ,కాపవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన

– హెల్త్ క్యాంప్‌ను పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ



రాజానగరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. బుధవారం యూనివర్సిటీలోని డా.బి.ఆర్.సెంట్రల్ లైబ్రరీలో జరిగిన మెగా హెల్త్ క్యాంప్ ను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అందరూ హెల్త్ క్యాంప్ కు హాజరయ్యారు. వివిధ హాస్పటల్స్ నుండి వచ్చిన వైద్య శిబిరాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వారి ఆరోగ్యంపై ఆరాతీశారు.తరువాత వీసీ కంటి పరీక్షలు చేయించుకు న్నారు, విద్యార్థులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య బృందానికి సూచించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ఈ మెగాహెల్త్ క్యాంప్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో పాటు డాక్టర్ అగర్వాల్ ఐహాస్పిటల్, జి.ఎస్.ఎల్. హాస్పిటల్, శ్రీవాణి దంత వైద్యశాల,డాక్టర్ నీరజ డయాబెటిస్ నుండి వైద్య బృందం హాజరై వైద్య సేవలు, పరీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం చక్కనిఆరోగ్యంతో ఉన్నప్పుడే విద్యను బాగా అభ్యసించ గలమని, విశ్వవిద్యాలయంలో అందరికీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేశామని, దీనికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో, పరీక్షలు సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్స్ లో ఉండే విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ 2 వారిని వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎన్.రాజశేఖర్,
ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.జి.స్వరూప, ప్రభుత్వ ఆసుపత్రి చర్మ వ్యాధుల వైద్యులు డా.ఎం.హారిక, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది మహమ్మద్ రఫీ, షరీఫ్ అహ్మద్, స్వాతిక, జి.ఎస్.ఎల్. హాస్పటల్ కంటి వైద్యులు డా.టి.వినిత, డా.లహరి, గైనిక్ వైద్యులు డా.సి.హెచ్.లిల్లీ రాణి, శ్రీవాణి దంత వైద్యశాల డా.ఆర్.శ్రీవాణి, డాక్టర్ నీరజ డయాబెటిస్ డా.జె.నీరజ, యూనివర్సిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డా.ఎం.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ నివేదికను కూటమి ప్రభుత్వం రద్దు పరచాలి

– నియోజకవర్గ మాల ఉపకులాల నాయకులు డిమాండ్



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన జగ్గంపేట బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం తప్పుడు నివేదికను ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి ఇచ్చిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిశ్రా 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్య,దీనిపై ఆంధ్రప్రదేశ్ కూటమి ముఖ్యమంత్రి కూడా క్షుణ్ణంగా పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు అలాగే మాలలపై పక్షపాతం ధోరణి చూపకూడదని తెలియజేస్తున్నాను 2025 జనాభా లెక్కల ప్రకారం మాలలు ఎంతమంది ఉన్నారు మాదిగ సోదరులు ఎంతమంది ఉన్నారు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది దిన్ని బట్టి చూస్తే పర్సంటేజ్ అనేది ఎవరికి ఎక్కువ ఎవరికి తక్కువ అనేది నిర్ధారణ చేయరాదని దీనిని పూర్తిగా ఖండిస్తున్నాము అలాగే అంబేద్కర్ వాది నీలపల్లి అప్పారావు మాట్లాడుతూ రాజీవ్ రంజాన్ మిశ్రా కమిటీని వెంటనే రద్దు పరచాలని లేనియెడల మండలాలు వారిగా జిల్లాల వారీగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు అలాగే ఈ వర్గీకరణ నివేదికను నరేంద్ర మోడీ ఆడిస్తున్నట వంటి కూటమి నాటకంలో కీలక ముఖ్యమంత్రి రాజీవ్ రంజిత్ మిశ్రా నివేదికను వెంటనే రద్దు పరచాలని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు రానున్న రోజుల్లో మాలల సత్తా ఏమిటో ఈ కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు అలాగే మాల నాయకులు మద్రి పృథ్వీరాజ్, సలాది డేవిడ్, సోమవారం అప్పారావు, అశోక్, సేవ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయాలి





– గంగవరం పిహెచ్‌సి పరిశీలనలో ఐటీడీఏ పీవో

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆయా వ్యాధులకు సంబంధించిన మందులు రోగులకు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. గంగవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం బుధవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు చేయడం, ముఖ్యంగా రక్త నమూనాలు స్వీకరించిన తర్వాత వ్యాధులకు మందులు అందజేయాలన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది అవుట్ పేషెంట్లు వస్తున్నారు, అదేవిధంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది, ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన ఆరా తీశారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆస్పత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏ విధంగా వైద్య సేవలు అందుతున్నాయో రోగులతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం తెలుసుకున్నారు. ఏజెన్సీలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అనంతరం రోగులకు రక్త పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారో ఆసుపత్రిలో ల్యాబ్ ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట డిప్యూటీ తాసిల్దార్ స్వామి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ టి.లక్ష్మణ్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో 'భవిత' విద్యార్థులు

– పలువురికి స్ఫూర్తి




పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ : ప్రస్తుతం నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలలో పెద్దాపురం భవిత కేంద్రానికి చెందిన 20 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నట్లు భవిత కేంద్ర నిర్వాహకులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ భవిత సహిత జిల్లా కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు సూచనల మేరకు మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె.చౌదరి పర్యవేక్షణలో చంద్రమాంపల్లి, కట్టమూరు, కాండ్రకోట, హైస్కూల్స్‌లలో పరీక్షా కేంద్రాలతో పాటు భవిత కేంద్రానికి చెందిన ముగ్గురు, ప్రభుత్వ బాలికొన్నత, సాగర్‌హైస్కూల్‌ల పరీక్ష కేంద్రాలలో ఈ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. శారీరక వైకల్యం కలిగిన విద్యార్థులకు స్క్రైబ్‌ను ఏర్పాటు చేసినట్లు దుర్గాప్రసాద్‌రెడ్డి తెలిపారు. వీరిలో హిమబిందు, షేక్ అనీష, కొంగర, సత్యకృష్ణ, పాలపర్తి అభి, తామాడ స్వర్ణలత, ఎస్.రాజేష్, కోట భానుశేఖర్, కుంచె రాహుల్ దేవ్, పోతు జలప్రభ, సత్యసుధీర్, వీరవాణిక, పెద్ది అనీష, బాల గౌతమ్, యామిని సూర్య, మామిడి అపర్ణ, మొగిలి చిన్నారావు, రిజ్వల్, గుడాల విక్రమ్, మేరీ మనోజ్, తదితర భవిత విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుగుతున్నారని, ఆయన వివరించారు.

## రూ.50 వేల రూపాయలు శ్రీ ఆంజనేయస్వామి హుండీ ఆదాయం



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, వాలుతిమ్మాపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు బుధవారం ఉదయం కార్యనిర్వాహణాధికారి జోగా సత్యనారాయణ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి బిక్కిన వెంకటరాయ చౌదరి తెలుపుతూ, ఫిబ్రవరి 2, 2023 నుండి ది.19-3-2025 వరకు రెండు సంవత్సరాల కాలమునకు రూ.50,204/- ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది బిక్కిన నాని, గ్రామ నాయకులు సైనం సాల్మన్‌రాజు, రేవు సూరిబాబు, బచ్చల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నోటి శుభ్రతతో చక్కటి జీర్ణవ్యవస్థ

– డా.ముత్తా వెంకట ప్రశాంత్



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : నోటి శుభ్రత లేకపోతే ఆప్రభావం జీర్ణ వ్యవస్థపై పడుతుందని, ప్రభుత్వ ఆసుపత్రి డెంటల్ వైద్యులు డా.ముత్తా వెంకట ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నోటిలో ఏ భాగం వ్యాధిగ్రస్తమైన దాని ప్రభావం జీర్ణవ్యవస్థపై పడుతుందన్నారు. చిగుళ్ళపై పుండ్లు ఏర్పడిన, బ్యాక్టీరియాతో వ్యాధిగ్రస్తమైన, చీము పట్టినా, దంతాల పటిష్ఠతకు ఏ ఆహారం తీసుకున్నా, ఏది త్రాగినా, నోటిని నీటితో పుక్కిలించాలన్నారు.

చక్కటి జీర్ణవ్యవస్థనకు నోటి ఆరోగ్యం ప్రధానమని, పళ్ళల్లో రంధ్రాలు ఏర్పడినా, దంతాలు పుచ్చిపోయినా, లాలజలం సరిగ్గా ఉత్పత్తి కాకపోయిన జీర్ణ వ్యవస్థా కుంటుపడుతుం దన్నారు. కావున ప్రతీ ఒక్కరూ దంతాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రెండు పూటల బ్రష్ చేయాలని డా.ప్రశాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో డెంటల్ హైజనిస్ట్ ఎ.వి.చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.